WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, నవంబర్ 22, 2024











# దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హణుమకొండ :** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఎంపీ డా. కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు అందరితో పాటు సమానమేనని, ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందే స్వచ్ఛంద సంస్థలతో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్యాటరీ సైకిల్స్, కృత్రిమ కాలు, చేతు అవయవాలు అందజేశామన్నారు. చిన్నారుల్లో జన్యుపర లోపాలను అంగన్ వాడీ సెంటర్లలో ముందస్తుగానే గుర్తించాలన్నారు. వారికి ప్రత్యేకంగా స్పీచ్ థెరపీ, మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స అదిస్తే 80 శాతం వ్యాధి బారి నుంచి బయటపడే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లలో 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఇంచార్జి డీవైఎస్ఓ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు మహేందర్, దివ్యాంగ ప్యారా జెనరల్ సెక్రటరీ ప్రశాంత్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ఈవీ శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

- ఎయిర్ పోర్ట్, టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్ పనులపై దిశానిర్దేశం
- అధికారులతో సమీక్షించి కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం మామునూరు ఎయిర్ పోర్టు , కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయుటకు సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులలో ముఖ్యంగా మామునూర్ ఎయిర్ పోర్ట్, మెగా టెక్స్ టైల్ పార్క్, ఇన్నర్ రింగ్ రోడ్ పనుల ల్యాండ్ ఏక్విజేషన్ పనులు యుద్ధపాతిప్రాదికన చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రతి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించుట పనుల పురోగతిపై వారం వారం సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ సమీక్ష సమావేశానికి సంబంధిత అధికారులు ముందస్తు నివేదికల రూపంలోముందస్తు ప్రణాళికలు రూపొందించి పనులు వేగవంతం చేసేందుకు నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ ఓ సత్యపాల్ రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, నాగేశ్వరరావు, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, నేషనల్ హైవే అధికారి ఇండస్ట్రీ సల్మాన్ రాజ్, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విరామ సమయంలోనే ఎమ్మెల్సీ ప్రచారం చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్–ఖమ్మం–నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కొలిపాక వెంకటస్వామి ప్రధాన ఎన్నికల అధికారిని శుక్రవారం సంప్రదించి ఎమ్మెల్సీ ప్రచార విధి విధానాలు కోరగా ఉపాధ్యాయులు ఎవరూ అనధికారికంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని, ఉపాధ్యాయేతరులు పాఠశాల విరామ సమయాల్లో ప్రచారం చేసుకోవాలని సూచించారు. అట్లాగే క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ, అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్న వారి దరఖాస్తులను అకారణంగా ఎక్కువగా తిరస్కరించడంపై ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. దానికి వారు తగిన ఆదేశాలు జారీచేస్తామన్నారు.

# మంత్రిని కలిసిన కళాకారులు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బోనాల జాతర సందర్భంగా క్రివి ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సెక్రటేరియట్ లో అద్భుత ప్రదర్శన నిర్వహించిన పలువురు కళాకారులు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శుక్రవారం సెక్రటేరియట్ లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారిని అభినందించారు. ఇలాగే కళా ప్రదర్శనలను కొనసాగించి మంచి కళాకారులుగా రాణించాలని వారిని ఆశీర్వదించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com